# స్నేహదీపం

రచన,
శ్రీ ఎం. వి. జె. భువనేశ్వరరావ్

'రేనుక, రేనుక ఎంత మరచిపోదామన్నా నాకు గుర్తు కొస్తుంది, రేనుక.

ఆ చామనచాయ.

ఆ చిరునవ్వులముఖం.

ఎంత మరచిపోదామన్నా అదే గుర్తుకొస్తున్నాయ్. మరోసారి తలచుకోవాలనిపించేది పేరు.

ఆ రేనుక, నాకు కానుకగా లభించాలనేకోరికే నన్ను ఎప్పుడూ ఆలోచింపచేస్తోంది.

రేనుకను పెళ్ళిచేసుకొని ఎంత సరదాగా ఉందామని, సినిమాల కెళ్ళొచ్చు.

సినిమా చూస్తుంటే, రేనుక పక్కనుంటే ఎంత ఠీవిగా ఉందామని. యిద్దరూ రిక్షాలో వెళ్తుంటే, అందరూ మావేపేచూసి మురిసిపోవాలని, ఎత్తినతల దించకుండా చూడాలని, ఎన్నెన్ని తలంపులు ఈ వలపులో.

పరుగే బ్రతుకయిన ఈ యవ్వనంలో ఎన్నెన్ని కోరికలు.

రేనుక వంటచేస్తుంటే, వెంటనుండాలని. ఆ నోట వచ్చే కోకిల పలుకుల్లో 'ఏమండీ- ఊరుకోండి' అంటే ఎంతగా మురిసిపోదామని.

భోజనం పడ్డిస్తుంటే, 'ఏమండి, అన్నం చాలా? కూరెలాగుందండీ!' అంటే ఎంత సంబరపడిపోదామని.

పండగవస్తే, 'ఏమండీ, నాకు నీలపురంగు పట్టుచీర తియ్యరూ?' అని ముద్దుగా అడిగితే, ఎన్నెన్ని చీరలు తీసి ఆ తెల్లటి శరీరానికి, నీలపురంగుచీర కప్పి, ఎంత ఆనంద పడిపోదామని.

ముద్దుగా అలిగినప్పుడు పెట్టే బుంగమూతి, విచారంగా ఉండే ముఖంచూసి, యింక వేరేచెప్పాలా నా ఆనందం! ఈ జీవితభాగస్వామితోటి జీవన సంరంభం.

* * *

రేనుక - నేను చిన్నప్పుడు క్లాస్‌మెట్స్. యిద్దరం రోజూ స్కూలుకెళ్ళి తిరిగొస్తుండేవాళ్ళం. అవీ యివీ మాట్లాడుకుంటూ, ఎంతసరదాగా వుండేవాళ్ళమని. ఆ స్కూలు ఎత్తివేయటంతో మా స్నేహానికి అడ్డుకట్ట పడింది.

యిప్పుడైతే 'మేం కాలేజిచదువుల్లో పడ్డాం. నేను యింజనీరింగ్ క్లాసు వెళ్ళిపోయాను. రేనుక యింటర్ చదువుతుంది. చిన్ననాటి స్నేహదీపం అప్పుడే ఆరి పోయింది. మేం అప్పటినుంచి కలవనేలేదు.

అప్పటికి-యిప్పటికి, మా ఇద్దరికి ఎంతో తేడా.

అప్పుడైతే రేనుక ఫాదర్ క్రొత్తగా ప్రాక్టీస్ మొద లెట్టిన డాక్టర్. ఇప్పుడైతే, పేరున్న ఆ వైద్యవృత్తిలో రాణించిన పెద్ద డాక్టర్. పెద్ధ బిల్డింగ్‌కి యజమాని.

అప్పుడైతే రేనుక అందరిమధ్య తిరిగేది. యిప్పుడైతే యింట్లోనుండి బయటికి రాదు. ఒక్క కాలేజీకి వెళ్ళి నప్పుడు తప్ప.

అప్పుడైతే తల్లికి అవి యివి అందిస్తూ వంట విషయం లో సహాయపడేది. యిప్పుడైతే అన్నీ పనిమనిషే చూసు కొంటుంది.

యిన్నిసంవత్సరాలతర్వాత ముందుస్నేహం మరలా వికశిస్తుందని గ్యారంటీ ఏమిటి?

యిప్పుడు రేనుకను నివాహమాడాలని వుంది. అప్పటి రేనుకకు, యిప్పటి రేనుకకు చాలా తేడా వుందనిపిస్తుంది.

నే కాలేజీకి వెళ్తున్నప్పుడు ఆమెవెంటబడి, 'యిప్పు డేం చదువుతున్నావ్ రేనుక' అంటే, 'నోర్ముయ్' అంటుం దేమో నన్నభయం. అయినా అంత డైరక్టుగా ప్రశ్నించే ధైర్యం ఉండిచస్తేగా నాకు.

పోనీ, మాంచి ప్రేమలేఖరాసి చేతికిద్దామంటే. మరు నాడు పోలీసులతో మాయింటికి వస్తుందేమోనని భయం.

బపితావారి ...
ప్రత్యేక తయారింపులు
• సీఫోర్, • చూస్‌త్రీ,
• రాప్ టూ, • సెలెక్ట్ ఒన్
• దట్ సెలెక్షన్.
ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు - బనియన్లు.
——తయారించువారు :——
Phone : 22909
BAPITHA KNITTERS
Lakshmi Nagar, Tirupur - 638602.

REGD. TRADE MARK
USE......
ALWAYS
★
BEST IN THE
MARKET
★
Phone : 21945
Diamond
IS : ISI 4964-80
Banians
Diamond Knitting Company
86-A, Mangalam Road : : TIRUPUR – 638 604.

కాని, రేనుకతో మాట్లాడాలి, ఎలాగైనా రేనుకను పెళ్ళి చేసుకోవాలని, రేనుకకు నాపై ఎటువంటి అభిప్రాయ ముందో కనుక్కుంటే సరిపోతుంది కదా!

అందుకే బాగా ఆలోచించాను. మాంచి ఆలోచన వచ్చింది.

* * *

రేనుకకు కలం స్నేహం అంటే పిచ్చెక్కువని నాకు తెలుసు. అందుకే నాపేరుని ఓ లేడీపేరుగా మార్చేసుకున్నాను. యిప్పుడు నాపేరు 'భువని'.

మొట్టమొదటగా ప్రేమబాలుడైన శ్రీ కృష్ణుడికి ఓ నమస్కారంపెట్టి రాశాను ఉత్తరం.

'డియర్ రేనుక,

మీరు యింటర్ చదువుతున్నారు కదా? మీ యడ్రస్ ఓ పత్రికలో చూశాను. మీరు కలం స్నేహం అంటే ఎంతగానో అభిమానిస్తారని తెలిసింది. ఈసారికి నేను ఏమీ రాయదలచుకోలేదు. నాపేరు భువని, ఎల్. ఎమ్. ఇ. చదువుతున్నాను. పత్రికలో నాపేరు పెన్ ఫ్రెండ్సు శీర్షికలో పడలేదని మరోలా భావించవద్దు. పత్రికలకి ఫొటోలు అవీ పంపడమంటే ఆర్థికంగా కొద్దిబలముండాలి. అందుకే మీరు మరోలా భావించరని ఆశిస్తూ.

మీ

భువన.

రెండువారాలు పోయినతర్వాత రిప్లయి వచ్చింది.

'భువనగామారిన భువనేశ్వరరావుగారికి, నమస్కారం. మీరు చేస్తున్న విషయాలన్నీ నా ఫ్రెండ్ నాతో చెప్పింది. మీ చెల్లాయి నా క్లాస్‌మెట్ అని మరచిపోయారు. యిప్పుడేదో మీ చెల్లాయి చదవటంలేదని, మేం కలుసుకోపటం లేదని మీరనుకొన్నారు. మీరు రాశిన లెటర్స్‌ని మీ ఫ్రెండ్‌కి పోస్టు చేయటాని కిమ్మని మీ చెల్లాయి రాజసికి యిచ్చారట. అవి చదివి నాకు చెప్పింది. మీరు రాస్తున్న కవితలు, కథలు అంటే నాకు ఎంతో పిచ్చి. యిన్ని పత్రికలకు రచనలు పంపిస్తున్న మీకు ఆర్థికయిబ్బలదంటే నేను నమ్మలేను.

మీరూ నేను చిన్నప్పుడు చదువుకొన్నాం, మధ్యలో నేను 2 సం॥ లు చదవలేదు. మీరు వైజాగ్‌లో చదువుతున్నారని రాజశ్రీయే నాకు చెప్పింది మీరు యిలా ఎందుకు లెటర్ రాశారో నా కర్థమయ్యింది.

ప్రేమతో

మీ

రేనుక.

ఈ వుత్తరం చదివేసరికి నాకు చెమటలు పట్టాయి. ఒకొక్కవాక్యం వందసార్లు చదివాను. ఆయినా ఒకవైపు అనుమానమూ వస్తుంది. యిది రేనుక రాసిందేనా యని. ఈ సారాంశంతోటే తీసికొని కలిస్తే గోలవుతుందో, గొడవవుతుందో, వద్దు వద్దు; అనుకొన్నాను. అప్పుడు మా చెల్లాయి తన ఫ్రండ్‌దగ్గరకెళ్ళి నోట్సులు తెచ్చుకొంటానని చెప్పేది, ఆ ఫ్రండ్ రేనుకనేమో. అనుమానం వచ్చింది. మా చెల్లాయి పుస్తకాలన్నీ వెతికాను' ఎక్కడా రేనుక నోట్సు కనిపించలేదు.

మళ్ళీ వెదికాను. అయినా లేదు. మా రాజశ్రీ ఆటోగ్రాఫ్ బుక్ వెతికాను. అందులో ఫస్ట్ రేనుకపేరే ఉంది.

అది. స్వహస్త దస్తూరితో. రెండూ కంపేర్ చేశాను. ఒకటే.

రెండూ ఒక్కలాగానే ఉన్నాయ్.

'ఏమిటన్నయ్యా! ఏమిటి నాబుక్స్ వెదుకుతున్నావ్!' అడిగింది మాచెల్లాయి రాజశ్రీ అప్పుడే రూంలోకి ఎంటరవుతూ. 'లేదమ్మా. ఏం కాదు' అని సమాధానమిచ్చాను, కొంచం తడబడుతూ' 'రేనుకకోసమేనా అన్నయ్యా! నా చేతిలో లెటర్ రేనుకేం రాసిందే!' అంటూ లెటర్ లాక్కుంది.

నాముఖం ఆశ్చర్యంతోనూ, ఆనంతోనూ నిండిపోయింది.

* * *

మర్నాడు రేనుక కాలేజీకి వెళ్తూంటే నేనూ వెంట నడుస్తూ వెళ్ళాను. ఎందుకో మరి రేనుక వెనుదిరిగి చూసింది. నేను అదేమీ పట్టించుకోనట్లుగా ముందుగా నడవసాగాను. ఈసారి రేనుక నావెనుక నడుస్తోంది. నేను వెనుదిరిగి చూశాను. అంతే, యిప్పుడు నేను వెనకయిపోలేదు. కాని రేనుక నాప్రక్కకొచ్చి నడుస్తోంది.

తెలీకుండానే మేమిద్దరం నవ్వేసుకొని అకస్మాత్తుగా ఒకరికళ్ళలోకి వరొకరు చూసుకొన్నాం.

అప్రయత్నంగా నేను 'రేనుక' అన్నాను. ఆమె 'భువనేశ్వర్' అంది.

మరలా నవ్వుతూ.

'నువ్వేం చదువుతున్నావ్?' యిద్దరి నోటినుండి ఒకసారి వచ్చిందా మాట.

కొంతసేపు సంభాషణ జరిగింది

'కాలేజీకి టైమయిపోతోంది బాబూ' అంటూ తొందరగా వెళ్ళిపోయింది.

నాసందేహం నివృత్తయింది. అప్పుడే తెలిసింది.

అప్పటి రేనుకకు, యిప్పటి రేనుకకు తేడా లేదని. పెనవేసుకొన్న స్నేహచ్యుతి యింకా తీరలేదని, మరుక్షణమే కోరుకున్నాను. ఆ స్నేహదాహం. నూరేళ్ళ కాంతిగా వెలగాలని.

---


## క థా ం జ లి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం. 1938

విడి ప్రతి ... 75 పైసలు

సంవత్సర చందా ... రూ. 15-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

* క థా ం జ లి *

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 079.





వివా....

నమ్మికకు పాత్రమైన

బనియన్ల రకాలు

* అనిల్ ఫైన్ * అనిల్ కూల్ టెక్స్

* అరినో (కలర్) * బ్రీఫ్స్ & ట్రంక్స్

——— తయారించువారు :———

Phone : 22411

ANIL HOSIERY

"SIDCO" Industrial Estate :

TIRUPUR - 638 602.